

ఎన్నికలెప్పుడొచ్చినా వైఎస్సార్ సీపీకి బ్రహ్మరథం

- మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున
- దానరిపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం



సంక్షేమ లబ్ధిని వివరించి కరపత్రాలను అందిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున

దానరిపాలెం(భట్టిప్రోలు): కులం, మతం, ప్రాంతం, పార్టీ చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున అన్నారు. భట్టిప్రోలు మండలం గొరిగపూడి పంచాయతీ పరిధిలోని దానరిపాలెంలో శనివారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మంత్రి గడప గడపకు వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరిస్తూ ముందుకు సాగారు. బుక్‌లెట్లను పంపిణీ చేశారు. రేపల్లె ఆర్డీవో జగన్నాథం పార్థసారథి కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ప్రజలు బ్రహ్మరథం పడతారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దావూరి వెంకట లలితకుమారి, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, ఎంపీటీసీ సభ్యుడు వరికూటి పున్నయ్య, భట్టిప్రోలు, సూరేపల్లి పీఏసీఎస్ చైర్‌పర్సన్స్ గుమ్మడి సాంబశివరావు, గోవర్ధనగిరి చినబుజ్జి, వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ సెక్రటరీ గుమ్మడి రవిరాజు, ఎస్సీ సెల్ జిల్లా సెక్రటరీ మూల్పూరు రాజేష్, వైస్ ప్రెసిడెంట్ కంచర్ల లక్ష్మయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు గరిగపాటి వెంకటేశ్వరరావు, పరుచూరి వేణు, వరికూటి వాసు, మద్దుల గిరిధర్, ఉల్లంగుంట శ్రీనివాసరావు, మాతంగి రవీంద్ర, ఎన్.రమేష్, నీలా సతీష్, నన్నెపాముల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి పోటీలకు జెడ్పీ స్కూల్ విద్యార్థి

యడ్లపల్లి(వేమూరు): చుండూరు మండలం యడ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి అథ్లెటిక్స్‌లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ తెలిపారు. గుంటూరు బీఆర్ స్టేడియంలో శనివారం అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారన్నారు. ఈ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థి శివనాగరాజు రెడ్డి ద్వితీయ స్థానం సాధించినట్లు పేర్కొన్నారు. కాకినాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన శివనాగరాజురెడ్డిని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వేమూరి శరత్‌బాబు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ మోపిదేవి



రేపల్లె: 2023వ సంవత్సరంలో ప్రజలు సుఖశాంతులు, పాడి పంటలతో వర్ధిల్లాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు పేర్కొన్నారు. కొత్త ఆశలకు ఊపిరిపోస్తూ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందోత్సాహాలు చిగురించాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ర్యాగింగ్ రహిత సమాజానికి కృషి చేయాలి

బాపట్ల: ర్యాగింగ్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్ఐ సింగయ్య పేర్కొన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ర్యాగింగ్ చేసి ఎదుటివారి మనస్సును నొప్పించడం సరికాదన్న విషయం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సూచించారు. అసోసియేట్ డీన్ డాక్టర్ డీడీ స్మిత్, అడ్వకేట్ ఆర్.వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు సాంబయ్య, రామిరెడ్డి, హరిబాబు, రాజ్‌కిరణ్, విజయకుమార్, లావణ్య, వినోద తదితరులు పాల్గొన్నారు.

















